1030 44

గోలకొండ పత్రిక

...లంగాణ తెలుగు వారి అర్థవార జాతీయ పత్రిక

స్వభాను మార్గశిర శు. ౧౦ (౨౭-౧౨-౧౯౪౩) 3వ సోమవారము ● సంచిక ౫౪

యుద్ధానంతర సాధన

హైదరాబాదు ప్రభుత్వమువారు యుద్ధానంతరం సద్ ... ఉద్ధరించేదాన్ని గురించి యిప్పటి నుండియే ఆలోచించుచున్నారు. ఇంగ్లండు అమెరికాలు చేసినట్లుగా చేయుచున్నారు. అందుకై ఒక కమిటీని ... నియమించినారు. ... రైతులకు వేరువిధాల జీవనసౌకర్యము కల్పించుటయు, గ్రామ జనులవిద్య ఆరోగ్యము; పన్నులు ... చర్చింపబడెను.

సంగీత సప్తాహము

హైదరాబాదు నారాయణగూడ హైస్కూలు ... లో ౨౬ డిసెంబరు నుండి ౧౨ డిసెంబరు వరకు ప్రతిదినం సాయంకాలము ౬గంటల నుండి కర్నూలు, నంద్యాల, కుంభకోణము, బెజవాడ, ..., మైసూరు మున్నగు ప్రాంతాలనుండి ఆహ్వానింపబడిన స్త్రీపురుష సంగీత విద్వాంసులు తమ ప్రసిద్ధమైన సంగీతమును ... వీణాది వాద్యములను వినిపింతురు. శ్రీ పింగిలి వెంకటరామారెడ్డి దేశముఖుగారు శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు రాజా ధరంకరణ్ గారు ... మున్నగువారు ఒక్కొక్క రోజున అధ్యక్షత వహింతురు. ఇది అపూర్వ ... స్త్రీలకు ప్రత్యేకము ఏర్పాట్లు టికెట్లు ... రూపాయల ప్రకారము అమ్మబడును. దినం టికెట్లుకూడా వేరువేరుగా అమ్మెదరు సంపూర్ణ ... కార్యదర్శి ... హైదరాబాదు అను విలాసమునకు వ్రాసి తెలుసుకొనగలరు.

ని. రా. ఆంధ్రసారస్వతపరిషత్తు కార్యాలయపుమార్పు

పై పరిషత్తుయొక్క కార్యాలయము పూర్వమున్నచోటినుంచి మార్చబడినది. దీనితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపగోరువారు ఈ క్రిందివిలాసమును గమనింపగలరు

బి. వేంకటశేషయ్య,
కార్యదర్శి
ని. రా. ఆంధ్ర సారస్వతపరిషత్తు
౩౧౧౫ హనుమాన్ టెకిడీ, హైదరాబాదు (దక్కన్)

షహరీ బ్యాంకు యిందాద్ బాహమీ భోనగిరి జిల్లా నల్లగొండ నుండి

ప్రకటన

ఖస్బ భోనగిరి మొహల్లా చావుడ్ గల్లియందున్న చంద్రమతి అను కళావంతురాలు, పైగల్లియందు తన హక్కు భుక్తములలో యున్న నెం. 1088 గల పెంకుటిల్లుపై బ్యాంకుకు వశపరచుచున్నది. కనుక ఈ జాయదాదు విషయములో ఎవరికైన ఏలాటి ఉజరు, లేక దావా; లేక హక్కు మిల్కియతు, ఖబ్జ లేక వశము ఉన్న యెడల రెండువారముల ముద్దతులో మావద్దకు వచ్చి తమ హక్కులను ధృవపరచుకొనవలయును, లేనియెడల బ్యాంకువారు పైఆస్తిని వశపరచుకొనగలరు. తరువాత ఎట్టి ఉజర్లు చెల్లనేరవు. యింటి యొక్క హద్దులు యీ క్రిందయున్నవి. —

ఉత్తరము: రాస్త, పడమర దక్షిణము కుమం నర్సిములు యిల్లు.
తూర్పు: కుమం నర్సిములు యిల్లు, పడమర, కట్టు వెంకటమ్మ యిల్లు.

షరహుదస్తఖత్
గౌ॥ కార్యదర్శి, షహరీ బ్యాంక్ యిందాద్ బాహమీ, భోనగిరి.

త్వరలో రానున్నది.

... డ్రాగన్ సేనలు పట్టుకొని ...

చైనాలో పెకింగుని చైనీయ సేనలు పట్టుకొన్నవి. అక్కడి జపానీయ సేనలు చెల్లాచెదరై తూర్పుముఖముగా యాంగ్సీనది దక్షిణపుగట్టుకు పారిపోయినవి. పెకింగునుండి చాంగ్‌షా పడమట ౪౦మైళ్ళ దూరములోనున్నది. ఇక్కడివరికి గా పండును. చాంగ్‌షాకు పడమట ౨౫ మైళ్ళ దూరములోనుండు టావుయాన్ పట్టణమునుండి కూడ జపానీయ సేనలు తరిమివేయబడినవై యాంగ్సీనది దక్షిణపుగట్టువరకు పారిపోయినవి. తర్వాత చైనీయ సేనలు చాంగ్‌షా పట్టణమునుండికూడ జపానీయ సేనలను తరిమివేసి దాని సమీపములోనుండు మరి ఆరు పట్టణములను ఆక్రమించినవి.

చైనీయ సేనలకు తోడుపడుటకై అమెరికను విమానాలు సాల్వీననది గట్టున జపానీయ సైనిక స్థానాలపై దాడులను చేసినవి. ఫ్రెంచి ఇండో చైనాలోని లావాన్లు ప్రబాన్గు పట్టణముమీదికికూడ అమెరికన్ విమానాలు పోయి బాంబులను వేసినవి. టాన్కిన్గు సముద్రంలో ఒక నౌకను అమెరికను విమానాలు బాంబుల దెబ్బలతో ముంచివేసినవి.

పసిఫిక్ ప్రదేశము.

పసిఫిక్ ప్రదేశమందు ఆస్ట్రేలియా ప్రాంతములో హువన్ ద్వీపకల్పమందు బోంగాను ఆస్ట్రేలియా వారి సేనలు పట్టుకొనినవి.

మనమిత్రమండలివారి యుద్ధనౌకల నుండి మడాన్గుమీదికిని, గాస్మాటాలోని జపానీయ విమానముల స్థానముమీదకును ఫిరంగు దెబ్బలు వేయబడినవి.

పసిఫిక్ ప్రదేశంలో జపానీయ సేనల స్థానాలుండు ప్రదేశములపై మనమిత్రమండలి వారి విమానాలు బాంబులు వేయుచునేయున్నవి. ఇట్టిదొక దాడిచేసన్యాలెండు నౌకలు మునిగిపోయినవి

గిల్బర్టుదీవులలో అమెరికను సేనలు ... నపుడు జరిగిన పోరాటములో తారావావద్ద ... మంది, మాకిన్ వద్ద ౬౫మంది, అబెమామా వద్ద ఒక్కరు అమెరికను సైనికులు హతులైనారు ... ఈచెప్పినస్థానములవద్ద గాయపడిన ... సంఖ్యలు ... అయియున్నవి.

ఇటలీ

ఇటలీలో బ్రిటిషు వారిసేనలు సాంగ్రో నదిని దాటి ఉత్తరముఖముగా పోవుచు ఏడ్రియాటిక్ సముద్రతీరంనుండి సాంగ్రోనదిపై టనే ఇటలీలో పలికిపోవురోడ్డు వెంటనుండు మోజగ్రోగ్నా, సాంటామేరియా, రోమాగ్నోలి, ఫారా సెస్సియో అను నాలుగు గ్రామాలను పట్టుకొనినవి. తర్వాత అవి అనేకముఖ్యమైన మార్గములుకూడ ... లానియానో పట్టణమును, పైనచెప్పినరోడ్డుపై ... నుండు మరిరెండు గ్రామాలనుపట్టుకొని వచ్చుచోట్లలోనుండు జర్మనుదుర్గములను గల సంబంధమును త్రెంచివేసినవి. కాస్టెల్ ఫ్రెన్టానో అను నదియు, కాసినో అనునదియుకూడ బ్రిటిషుసేనలు ...

... రష్యాయొక్క దక్షిణ ... ప్రాంతములో ... చాలముఖ్యమని స్టాలినుగారు చెప్పియున్నారు. ఇప్పుడు డానీపర్ వంపునందు రష్యను సేనలు క్రెమిన్చగ్ కు ౧౦మైళ్ళదూరంలో నున్నవి, కెల్లరమ్యాలో రష్యనుసేనలుగా మెల్ కు ఉత్తరమున కొన్ని మైళ్ళముందుకు పోయినవి మరొక జర్మనుసేన ప్రిప్యెట్ నదిమార్గమున పోవుచు జాస్మిన్స్కా అను రైలుబాటలకూడలికి ౫మైళ్ళ దూరములోకి చేరినది.

ఇంగ్లాండు

ఇంగ్లాండుపై జర్మనువిమానాల దాడులు ప్రతిదినము జరుగుచునేయున్నవి. ఆవిమానాలు అనేక పర్యాయములు లండనునగరంమీదికిపోయి బాంబులను వేసినవి.

జర్మనీ

జర్మనీపైనను, జర్మనుసేనల ఆక్రమణలోనుండు పడమటి యూరోపు ఖండ దేశాలపైనను బ్రిటిషు వారి యొక్కయు అమెరికావారి యొక్కయు విమానాలదాడులు ప్రతిరోజునుగా భీషణము జరుగుచునేయున్నవి బర్లినునగరంపై జరిగిన పెద్ద దాడులవల్ల ఆనగరంలో పుట్టిన అగ్నిజ్వాలలు నవంబరు ౨౭తేదివరకుకూడ మండుచునేయుండెను. తర్వాత మళ్ళీ డిసంబరు ౨తేదిన బర్లినుపై దాడి జరిగినట్లు కనబడుచున్నది

జర్మనీతో కొలంబియా రాజ్యపు శత్రుత్వము

అమెరికాఖండములోని కొలంబియా రాజ్యము వారనౌకయొకటి జర్మనుజలాంతర్గామి చేయుంచి వేయబడినది. దానిపై ఇప్పుడు కొలంబియావారు జర్మనీతో తాము శత్రుత్వము పెట్టుకొన్నట్లు ప్రకటించినారు.

డోడెకనీస్ దీవి

కోస్ లెరోస్ ... సామోస్ ... బ్రిటిషు, గ్రీకు, ఇటాలియను సేనలు తెచివోయినవి, జర్మను సేనలు వచ్చి దీనిని మి చినం, బ్రిటిషు సేనలు, పో... నపుడు తమ ... ఉంచుకొన్న ... ఫానిస్టును కొందరు జర్మనులను వదలిపెట్టి పోయిరి కాని, అక్కడి తమ యుద్ధసామగ్రిని ధ్వంసము చేసి పోయిరి, పోవుచున్న బ్రిటిషువారి ... సేనపై జర్మను విమానాలు గట్టి దెబ్బ వేసె

ని. రా. ఆం. సారస్వత పరిషత్తు ప్రతినిధుల పర్యటనము

ని.రా.ఆం. సారస్వతపరిషత్తు పక్షమున నల్లగొండలో జిల్లాశాఖ ప్రారంభ స్థాపించుటకై హైదరాబాదు ... పదసభ్యత్వము ... శంకర ... రామారావు ... బి. శేషయ్య ... కె. వెం. నరసింహాచార్య (బి.ఎ.,బి.ఎల్.) గార్లు డిసెంబరు ౫తేదీన వెళ్లుచున్నారు. ... తేదీల వరకు నల్లగొండలో నుందురు,

పలు కేంద్రములలో ప్రదర్శింపబడి
ఆంధ్రుల మన్ననలనుగొన్న చిత్రము

గోలకొండపత్రిక

వృషభాను సం॥ర మార్గశిర శు ౧౦ సోమవారము

వాజ్నిరోధము



మళ్లీ పాతకథనే మనవి చేసుకోన వలసివచ్చినది ఖిలాఫతు ప్రచార కాలమునాటినుండి హైద్రాబాదురాష్ట్రములో వాజ్నిరోధము బహురూపములు దాల్చినది. ఈయుద్ధకాలములో చాలా నిరోధాలేర్పడినవి అసాధారణ పరిస్థితులలో అసాధారణ విషయాలకు ప్రజలు లోబడుదురుకాని అట్టివేవియు లేనిసందర్భములో కూడా అర్థములేని అడ్డంకులు అధికారులు కలిగించితే చాలాకష్టమగును కంచెయే చేనుమేస్తే ఇంకెట్లు?

నల్లగొండ తాలుక్దారుగారు ౫౩ కస్త్రీయొక్క ఔరసపుత్రుడగు వాక్స్వాతంత్ర్య నిరోధక నియమావళి అన బెల్లన ఒక సభాశాసనమును బాగుగా చదువుకొన్నారో లేదో? వారుచదివినట్లు కానరాదనిసుస్పష్టమైనది ఎందుకనగా జనగామలో ౨౧ డైనాడు గ్రంథాలయసభ జరుగునియు దాని కధ్యక్షత శ్రీ. బిదురు శేషయ్యాగారువహింతురనియు ప్రకటించిరి అధ్యక్షులు ఉపాధ్యాయ వృత్తిలోనివారు రాజకీయా లెరుగనివారు ఎరిగిననుఎన్నడూఅందు ప్రవేశపెట్టినవారుకారు. వారు సారస్వతప్రియులని తెలంగాణా తెనుగు విద్యావంతుల కందరికిన్ని తెలియును గ్రంథాలయ వార్షికోత్సవ మంటేనే అది సారస్వతసభ అని యర్థము అయినా విపరీతవాజ్నిరోధశాసనము ప్రకారము ఏమైనా అడ్డంకులు కలుగవచ్చునని తూచాతప్పకుండ శాసనోక్త ప్రకారము "అయ్యా మాది కేవలము రాజకీయేతరసభ మేము వేరేవిధముగా ఆచరించుకోము మాఅధ్యక్షుడీ ప్రాంతమువాడే చెప్పినట్లూ వినేవాడే. ఏమిన్నీ తోక్క ఆడించడు. అతడేకాక మేమున్నూ అన్నిటికి బాధ్యులము మీ హుకుంప్రకారం "అలీఫుఫారం" అనే నమూనాపైన అంతా వ్రాసి పంపుకొన్నాము సర్కారువారు దివ్యచిత్తానికి యీ దీనులమొరను అందించుకొని శీఘ్రముగా సెలవుపెట్టించవలసినదని తమఘనతను మరీమరీ ప్రాధేయపడుచు ప్రార్థించుచున్నాము. ఇట్లు నిరయపూర్వకముగా విన్నవించుకొను మీ సేవకులు" అని సరియగువక్కాణముతో విన్నవించుకొనియుండిరి.

వాజ్నిరోధ నియమావళిలో రాజకీయేతరసభలకు అలీఫ్ ఫారము అనుదివ్యమైన పేరుగల కాగితముపై వ్రాయవలెననియు జిల్లాలలోనైతే అయిదుదినాలకు ముందుగా తెలుపుకొనవలెననియు [సెలవియ్యండి అని కోరుట లేదు] అయిదు దినాలలోపల ఏమిన్నీ ఆంక్షా శ్రీముఖము తాలూక్దారునుండి రాకుంటే సభ రమ్యముగా చేసుకొనవచ్చుననియు కలదు కాని ఎవ్వరు చెప్పకున్నను రాష్ట్రములోని ప్రజలంతా అయిదు దినాలకు మారుగా ౧౦ దినాలు ౧౫ దినాలు ముందుగనే శ్రీమంతు తాలుక్దారు బహద్దర్లవారి సన్నిధిలోకి తమ వినతిని ప్రవేశపెట్టుదురు జనగామ వారున్నూ ౧౦ డైనాడు అనగా ౧౧ దినాలకుముందుగా నల్లగొండతాలుక్దారుకు అలీఫును పంపుకొన్నారు ౨౦ తేదీవరకు ఏమిన్నీ జాడలేదు. హైద్రాబాదునుండి అధ్యక్షుడు ౨౦ నాడు వెళ్లినాడు. వారివెంట మరికొందరు పెద్దలు వెళ్ళినారు. జనగామ చుట్టుపట్ల నుండి బండ్లపైచాలాజనులు ముచ్చటగా వెళ్ళినారు సభానిర్వాహకులు పూలహారములు ఫలాహారములు మున్నగు నేర్పాట్లను చేసుకొన్నారు తీరా ౨౦డై సాయంకాలానికి తాలూక్దారి శ్రీముఖము వచ్చినది. దానినివారికచ్చేరీ నుండి ౧౯నాడు పంపినారు అంటే ఒకదినములో నల్లగొండనుండి జనగామకు టప్పా పోతుందన్నమాట అయితే ౫దినాలలోపలనే యీవార్తను పంపితే బాగుండేడిది సరే పంపించిన ఆజ్ఞలో ఏమున్నది? "ఫారం అలీఫు ౧౦ డైనాడు పంపబడినది. కానియీసభకు "బే" ఫారంపై వినతిపంపితే ఆలోచింపబడును, అలీఫుఫారమునకు ఈసభ సంబంధించదు దీని ప్రతులను జిల్లా పోలీసుకున్నూ రెండవ తాలుక్దారు భోనగిరికిన్నీ జన్గామ తహసీల్దారుకున్నూ పంపనైనవి" అని శ్రీముఖము పంపినారు. తాలుక్దారు నిర్వచనం సరియైతే యికముందు గ్రంథాలయ సభలకు బేఫారంపై వినతులంపుకొన వలెను బేఫారం రాజకీయ సభలకు కలదు. దానిపై తాలుక్దారేమి "ఆలోచన" చేయును వారికిదానిపై ఆలోచన చేయు హక్కులేదుకదా! బేఫారాలను తీర్పుచేసేవారు బాబె హుకూమతు వారు కాశికిపోయి యేమో తెచ్చినట్లుగా ప్రభుత్వమంత్రి సభవారివద్దకు ఏపల్లెపట్టువారో ఏమున్నారునన్నూరు పుస్తకాలుకల అల్పగ్రంథాలయ వార్షికోత్సవానికో సెలవు పొందవలెనంటే చదువురాని యీరాష్ట్రజనులకు సాధ్యమగునా? ఒకదినం టప్పా ప్రయాణం చేయు దూరములోనుండే తాలుక్దారుగారు వినతిచేరినతర్వాత ౮ దినాలకు జవాబువ్రాసిరికదా మరి హైద్రాబాదు నగరములోనుండే మంత్రిసభ వారు ఎన్నిదినాలకు జవాబిత్తురోఏమో డుముఖులను కూర్చి గురించికాని యతిగణ ప్రాసలను గురించికాని నన్నయ ఛాదస్తము శ్రీనాధుని శృంగారము పోతన వెర్రి చౌడప్ప లపోటుత్సం మన్నగు పాతకాలపు ముచ్చట్లను మాట్లాడుకొను సభలకే యింతటి చక్కందీలైతే యిక యితరసభల కెట్టి యిబ్బందులుండునో యూహింపవలెను! ఇట్టివాకటి రెండువేరు తావుల ఇటీవలనే జరిగినట్లు తెలియవచ్చినది బ్రిటిషిండియాలో ఏహద్దువరకు వాజ్నిరోధమున్నదో అంతలో మాత్రమే యుండుట భావ్యముకాని యింత కఠినముగా నిరోధాలుండిన ప్రజలకు దాస్యభావాలు పూర్తిగా అలవడి వారు పిరికివారైపోతారు. పిరికిప్రజలు రాజ్యానికి గౌరవము తేజాలరు

ఇంమారు సంస్థానంలో రాజకీయ ఖైదీల విడుదల

ఇంమారుసంస్థానములోని రాజకీయఖైదీలను దసరా ఎట్టిషరతులకు గురిచేయక నవంబరు ౨౫ తేదీన వదలిపెట్టెడి. మొత్తము వారి సంఖ్య ౩౩ [illegible] లో గరవ [illegible] చివరి [illegible] ఏర్పాటుతోవ బడినవారు మ వలేశ్వర [illegible] నుండి పారిపోయినందుకు శిక్షింపబడి [illegible] న్యాయస్థాన విచారణలేకుండా నిర్బంధంలో యుంచబడిన ౬౬ మందియు కూడ వదలిపెట్టబడినారు.

ఇందాదిపంతుళ్ల స్థితి

నెలకురూపాయి నాకుగడు సిపాయి అను యీపంతుళ్ళనవట్టినది. ఈబీదపంతుళ్ళకుదొరకే జీతం నెలకు పదిరూపాయిలు కాని యిదికూడ సరిగా నెలలయందు అందుటలేదు. నెలగడిచినపిదప రెండవనెలఅంతము (౨౩నుండి ౨౫) లోపులయందు ముట్టును. తప్పితే రెండునెలలజీతం ఒక్కసారి అందును. జీతాలువచ్చేవరకు గొంతులెత్తి యెదురి చూస్తూవుంటారు. ధాన్యం ప్రియమైనందున యీ పదిరూపాయిలలో ఒక్కమనిషికి నెలవరకు ధాన్యం చాలదు అంబలిత్రాగి జీవనము గడుపుకుంటున్నారు. జొన్నలు రూపాయివక్కటికి (౨) సేర్లు ఒకవేళ యివికూడ దొరకవు పిల్లలకేమిపెట్టుచు గుడ్డలేమిధరించును దీనికంటె కూలిచేసి బ్రతికేది మేలు ప్రతికూలివానికి దినమువకటికి ౬ అణాలు మొదలు ౮ అణాలవరకు దొరకును. పంతుళ్ళస్థితి యిట్లుండ వారు చదువుచెప్పుట యెట్లు? గ్రామజనులను మీపల్లవాండ్రు పాఠశాలకునచ్చిరి కావున యేమైన వేతనమునిచ్చి యీబీదపంతుళ్ళకు సాయపడరయ్యా అంటె సర్కారువారు జీతంయియ్యరా యింక మేము యేమియిచ్చేది అని జవాబు అందుచు యుందును నీళ్ళుమింగుచు చప్పుడుచెయ్యక పోవును. సెలవు దినములయందు పంతులు తమ జీవనోపాయము కొరకు యేదైనమార్గము వెతికినసిక యిక గ్రామజనుల ముచ్చటను చూచితిరా! బడిపంతులు యొక్క కార్యక్రమాలు అని అందురు ఈ శాఖాధికారులువచ్చి బడిపిల్లలసంఖ్య యొక్క వసేయండి తక్కువైతె బడియెత్తివేయబడును పంతులు గ్రామమందు యిల్లుయిల్లు తిరిగి గ్రామజనులకు బోధించి వాలులను బడికి శోలించుడయ్యా దీనికి ప్రతిజవాబు వెంటనే అందుచు మేము చేసే వ్యవసాయంపని యెవ్వరుచెయ్యాలి విద్యనేర్చుకొని ఉద్యోగముచేసేది తప్పిపోయిందా అని కొందరు మరికొందరు మాయింటో వక్కపిల్లవాడు పనిచెయ్యక రికామియున్న వానిని మనిషిని నిర్మించినచో రోజుకు సోలెడుగింజలు తగులును, మాపిల్లలకు బొమ్మైను ఆరోసెలెర్పు గణితం జనుకూటూలు నేర్పండి అని అంటారు పల్లెకరి యిష్టప్రకారం నేర్పించినచో శాఖాధికారులువచ్చితనిక్కీచేస్తు పంతులూ? నీవు పిల్లలకు వాచకాలు నేర్పుటంలేదు. యీ యెక్కువలు యెందుకు నేర్పుతున్నావు. సర్కారువారిహుకుం ప్రకారం నేర్పించవలయును, లేనిచో నుండు తనక్కీలో నీవు బాగుండదు యేదారిపోయిన ముండ్లే బిదపంతుళ్ళకు జీతాలు ౧౫చేసినారని కొందరు (౩౦) ఆయినావనియు వింటున్నాము ఏమో నిజమైనసంగతి గోచరముకాలేదు యిట్టి స్థితిలో బీదపంతుళ్ళయందు కృపవహించి జీతాలు హెచ్చించిపోషింపగలరని మాప్రియమైనసర్కారు వారిని కోరుచున్నాము

[ఈలేఖను తెనుగులో అదిలాబాదు జిల్లాలోని ఒక మస్త్రి పంతులు వ్రాసి పంపయున్నాడు గో. ప]

గీతా ప్రచారము

భోనగిరి తాలూకా పెద్దపడిశాలలో సాయంకాలము ౪గం శ్రీ ఉ, వె శ్రీమాన్ గోవర్ధనం నరసింహాచార్యులుగారు భగవద్గీతను గురించి సర్వజన కర్ణానందముగా నుపన్యసించిరి

బహుశ్రావ్యమై పండిత పామరరంజకమగు నీయుపన్యాసము నాలకించి సభ్యులు తమ యానందమును యుపన్యాసరూపకములుగా వెల్లడించిరి అంతు శ్రీయుత లక్ష్మారెడ్డిగారు బి, ఎ బి యల్ టి, గారు లేచి తమకు కలిగిన యుత్సాహమును ఉద్గారూపములో వెలిబుచ్చిరి! శ్రీయుత కె పురుషోత్తమరెడ్డి దేశముఖుగారు స్వామిగారికి సౌవర్ణ రత్నకంకణమును కొన్ని రజితపాత్రలను నవీనవస్త్ర కుసుమాములను ఒసగి సత్కరించిరి.

ఖమ్మం సుందరటాకీస్‌లో

(స్వవి) ఖమ్మం

ఆఘవాంధ్ర గేటువద్ద ఆడవాళ్ళవుండటం సహజం అట్లాగే మా సుందరటాకీసులోకూడ గేటువద్ద ఒక ఆడమనిషినివుంచారు ఈమెనామ కార్థం వుంటుంది కాని మేనేజరుగారు, మరి యితర, టాకీసుపనివారు గేటువద్దవుంటూరు. స్త్రీ [illegible] దకులు రాలేనప్పుడు కూడా వారునను గేటులో నుండి తొలగడు స్త్రీలనుపంపుటకు వచ్చినను [illegible] మాత్రము మొదలే గేటువద్ద కూడా రాని యెడల పురరసం [illegible] వదలుతులుపూర్తిగా [illegible] స్త్రీలకు [illegible] వ్యవహారాల్లో కూడా [illegible] కల్పిస్తున్నారు [illegible] ఆ [illegible] తక్కువతరగతిలోనే కూర్చోపెడతారు [illegible] చాలా అవమానం కలిగిస్తున్నారు

ఈ అత్యాయాలను వెంటనే తొలగించుటకు [illegible] వారు దానిపైనెన్ను రద్దు చేయవలెను

టప్పా మోసం

మహబూబాబాదు తాలూకా గూడూరు పోష్టును యిప్పగూడెం టప్పానుండి ముప్పది రూపాయలు మణియార్డరు చేశాము గూడూరు వెళ్లేసరికి యిరువదిరూపాయల క్రింద పరిణమించింది! కాగితపు లేఖలలో సమంగానే యుండట! డబ్బుమాత్రం మధ్య ఎవరు మాయంచేశారో తూనిక సమయమేనట, కాని లేఖమార్పు! దీనికై పోష్టుమాష్టరుగారిని విచారిస్తె మా యిష్టము ఏమైనా నాపై దావాచేసుకోవచ్చు అనిఅంటారు! సరే సర్కారు గారే శరణ్యమని నాజరుసాహెబు గారు మొదలుకొని మొహతమీమ్‌గారు, సదరు మొహతమీమ్ గార్లందరికి దరఖాస్తులతో మనవి చేసుకొన్నాము వకనాదా రెండు గార్లా! విసుకు వచ్చిందికూడాను సమాధానం శూన్యం! విచారమా! బొత్తుగానున్న సుమారుమూడు మాసములుకూడా వెళ్ళవచ్చింది ఇప్పటికీ వరిదాపు లేదు [illegible] చూచాము వకరు యిరువది రూపాయలనియు మరొకరు ముప్పది రూపాయలని వ్రాస్తూ గుర్తిలెక్కలలో వ్యవహారము నడుస్తూనేవుంది కాని విచారించినవారెవరు సొమ్ము ఎక్కడికిపోదని ధైర్యమే కాని! యిట్టి కరువుకాలములో మావంటి బీదవాళ్ళకే యిట్ల చీకాకులు సంభవిస్తె మాకార్యాలు ఏలా నెరవేరుతాయి! కావున మనవి ఏమంటే ఇప్పటికైనా విచారించి మాసొమ్ము మాకు యిప్పించె ఏర్పాట్లు చేసి మమ్ము రక్షిస్తారని ప్రార్థిస్తూ వున్నాము లేనిచో యీాపద్ధతి అలవాటుగా వచ్చిందంటె ఎంతయో నష్టాలు సంభవించవచ్చు.

గోవర్ధనం నరసింహాచార్యులు

గ్రామపారిశుధ్యము

(స్వవి) ఖమ్మం,

ఖమ్మంమెట్టు మంచి వ్యాపారస్థలము, ఈ సీజను దినములలో గ్రామములనుండి దినమునకు వేయి పైగాబండ్లు వస్తూవుంటాయి, బజారులలోనిరోడ్లు పూర్తిగా దుమ్ముధూళితో నిండి వుంటాయి వ్యాపారకేంద్రము కనుక ప్రొద్దుకూకువరకును బజార్లలో నడచుటకు కూడా సందులేకుండా బండ్లనిలువబెట్టి విడుచుకొనివుంటుంటాయి, ఒండ్లరాపిడివల్లలేచినసన్నదుమ్ము చెప్పనలవికాదు. ఈదుమ్ముమాత్రమేగాక వ్యాపారస్థలులకాటాలు, కొట్లలు రోడ్లమీదనే ప్రతూవుండటంకూడాకలదు గింజలను, ముమ్మరము పని వాళ్లు తూర్పారపడుతూఉంటారు దుమ్మంతా నడిచేవారి శ్వాసతో కాల్లోకి చేరుతుంటుంది

దీనిఫలితంగానా రోగ్యముపృద్ధియగుచున్నది అధికారులు నగరము, తాలూకా ముఖ్యస్థానము ఈయిబ్బందులనుండి ఎట్లా తప్పించుకోవాలో ప్రజలకు తెలియుటలేదు దగ్గులతోటి, క్షయలతోటి బాధపడుచున్నా యీబాధనుమాన్పు ఉపాయము చూచుటలేదు, ప్రభుత్వము చేయదలచుకుంటే కానిదేమిటి? కనుక ఈబండ్లనిలుచుటకు ప్రత్యేకస్థానములను యితరనగరములలోవలెఏర్పాటుచేయవలెను పబ్లికు బజారులలో తూర్పారబట్టుట కొట్లలు వేయుట మాన్పించుట అత్యవసరము, ఈమధ్యకాఫీహోటళ్ళలో ఆరోగ్యశాఖవారు వెళ్ళి పరిశీలించి తగుసలహాలనిస్తూ గవనిస్తూ ప్రజారోగ్యమును కాపాడు ప్రయత్నము చేయుచున్నారు

ని. రా. ఆం. మహాసభ జాజిరెడ్డిగూడెం పట్టీసంఘ సమావేశము

౮-౬౧-౩౬౯కేదిన జాజిరెడ్డిగూడెం (తా॥ సూర్యాపేట నల్లగొండ జిల్లా) పట్టీ కమిటీలో యీక్రిందినిర్ణయాలు తీర్మానించబడినవి యిదు వరలోనే యీ ప్రాంతములో అతివృష్టి అనావృష్టివల్ల పునాసపంటలు, వడ్లు నాల్గవవంతుకూడ ఫలించనందున పగం మాఫీలకొరకు మహజర్లు కూడ పంపిరి ధాన్యగ్రహణశాసనం ప్రవేశపెట్టబడిన స్కీమును యీ కమేటివారు, వ్యతిరేకించుచున్నారు, ధాన్యగ్రహణము యొక్క బాధ్యత అంతా గింజప్లాకులున్న వారిపైన నేవుండడం అవసరమని కమిటి అభిప్రాయపడుచున్నది

ప్రస్తుతకరువు వలన గ్రామబీదరైతుకూలీలు వారి వారి దైనందిన జీవితములలో నానా అవస్థలపాలు కావలసివస్తున్నందున యీ గ్రామంలో ఇంతకు పూర్వమువున్న నాము పద్ధతి అనగా పుట్టి వడ్లకి ఖం/ం (అయిదుమణుగులు) తీసివేసి బీదవాళ్ళకును, యితుసాహుకార్లకును నష్టము చేయనటువంటి నాము పద్ధతి అనగా పుట్టి వడ్లకి (అయిదుకుండలు) ప్రవేశపెట్టడానికి యీ కమిటి తీర్మానించింది యీ నూతన పద్ధతిని అమలులోకి తీసుకరావడానికి కమిటిసభ్యులు అందరు దాదాపు (30) మంది బీదరైతుకూలీలను వెంటబెట్టుకొని ప్రతి సాహుకారు దగ్గరికి వెళ్ళి వారికి పరిస్థితులు తెలిపి ఒప్పించిరి,

గ్రామకూలీలకు ప్రతిఫలము యిచ్చుటలో అవకతవకలు ఉన్నందున స్త్రీకి పూటకు శేర్లు (అనగా ఉ॥ గం మొదలుకొని గం ఒ॥ సాయంత్రంవరకు) (వేసవి కాలపుకూలీ మినహాయించి) పురుషునికి రోజు వడ్లకి శేర్లు (అనగా ఉదయం గం ౭ మొదలు గం ఒ॥ సాయంత్రము వరకు) యివ్వవలెనని కమిటి తీర్మానించినది, వెంటనే కమిటి సభ్యులంతయీ పద్ధతికి కూడ అందరి రైతులను ఒప్పించారు,

(౪) గ్యాసునూనె పంచదార యిదివరలోనే సర్కారువారు గ్రామావసరాలకొరకు కోట్లో గోప్యాపంపించారని తెలియవచ్చుచున్నది. కాని అదియవరి ఆధీనములోనైతెవుందో వారు దానిని సరియైన పద్ధతుల పైన పంపకం చేయుటము లేదు. యిదేమని ప్రజలు వారిపైన వారుకూడిచం మొదలగునవి జరుగుచున్నవి. కాబట్టి గ్రామ అవసరాలకు కావలసిన కనీసపు అవసరాలైన మూడు డబ్బాలు పంచదార మూడు మణుగులకొరకు అవ్వలు తాలూకు దారుగార్కి తహశీలు దారుగార్కి మహజర్లు పెట్టించడానికి యీ కమిటి నిర్ణయించింది.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 రూపాయలు
ఆరునెలలకు " 3-8-0 "
బ్రిటిష్ ఇండియాలో సంవత్సరం చందా కలదు
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISMENT

Volu 18 — No 81 *Published on every Monday and Thursday Hyderabad Dn* 6 — 12 — 1943

ఇక వంటయిండ్లు మాతపడును

నూతన నలభీమ పాకాలు రానున్నవి

గతయుద్ధములో జర్మనులు సైన్యాల భక్తికి గాను ఏవో గోలీలు కనిపెట్టినారనీ అవి నీటిలో వేస్తే పొంగి పెద్దరొట్టెలగుననీ అందులోనే శాక పాకాలుండినవనీ ఒక గోలీతింటే మళ్ళీ రాత్రి వరకు ఆకలిగాదని విన్నాము. అదేదో యుద్ధం కథ అనుకొన్నాము. ఇప్పుడవన్నీ నిజమని అంత కంటే చిత్రమైనవి సిద్ధమై అమెరికా ఇంగ్లీషు సైన్యాలకు ఈయుద్ధములో సప్లయిచేయుచున్నా రంటే అంతానమ్మండి. డీహైడ్రేషన్ అనుశాస్త్ర పద్ధతితో ఎండించిపెట్టిన పండ్లపై తినగోరినప్పుడు నీరుపోస్తే అవి అప్పుడే చెట్టునుండి తెంపిన పండ్ల వలె తాజాగా అయిపోతున్నవి, రుచి వాసన అందము అన్నీ కొత్తపండ్లవలె అయిపోవును

ఇప్పుడు అమెరికావారు తమసైన్యాలకు ఇసుప రేకులిచ్చి తినబెట్టుచున్నారు అంటే అవి ఇనుప రేకులవలె గట్టిగానుండును. మన యిండ్లుకట్టే యిటికెలంత ఒక్కొక్కముద్దయుండును. వాటిని నీటిలోవేసి ఉడికించితే దివ్యమైన భోజనంఅగును మూడుపూటలకు ఒకసోల్జరుకు సరిపోయ్యే రొట్టెలు, మాంసము, శాకములుఅన్ని దానినుండి సిద్ధమైపోవును. ఇప్పుడివి సోల్జర్లకిచ్చుచున్నారు యుద్ధం ముగిసినతర్వాత మనకంతా అంగళ్లలో దొరకగలవు ఇకముందు మనము బజారుకుపోయి గోధుమలు తెచ్చి పిండిగావిసరి రొట్టెలుచేసి మాంసము లేక, కాయగూరలైతే శాకములు తెచ్చి వాటిలో ఉప్పుకారం పులుసువేసి నూనె నేతు లతోవండి నానాతిప్పలు పడవలసిన అవసరము లేదు వంటయిండ్లను మూతలు వేయవలెను. అంగడికిపోయి పక్వమైనభోజనం యిటికెలుకొన వలెను ఇంటికితెచ్చి నీటిలోవేసి కాస్త కాచ వలెను. బస్, రొట్టెలు, శాకములు, పండ్లు ఫలా హారములు ఏదికోరితే అది ఆ ఇటికెకామధేను వులు మనకిచ్చివేయును. ఇకముందు ఏమైన పాక యజ్ఞాలు చేస్తే పాకయాజులు ఒక సనాతన భాయీలే!!

రొట్టెకోరితే యినుపయిటికెవంటి వస్తువులు కొనవలెను. దానిలోనికి అనుపానానికిగాను అర్ధణాబిళ్ళఅంత వస్తువును కొంటే అది అంగడ్డ కూరగా మారిపోవును. అర్ధణాబిళ్ళఅంతటిపాడిని కొంటే ఒకరకముదానినుండి పొట్టేలుమాంసము ఒక దానినుండి కోడిమాంసము ఇంకో దానినుంచి కూరగాయలు ఏర్పడును ఆపాటిని నీటిలోవేస్తే చాలు పైవిధంగా మారిపోవును ఇకముందు మనము ఐసుక్రీమును జేబులో పెట్టుకొని ప్రయాణంచేయవచ్చును దాన్ని తినగోరినప్పుడు జేబిలోని పొట్లముతీసి ఒకతట్టలోపెట్టి చన్నీళ్ళు దానిపై పోయవలెను వెంటనే చల్లనిఐస్‌క్రీము ఏర్పడును జాం అనేదానివంటి చిన్నచిన్న బిల్లలపై నీరుపోస్తే నానారకాల వండిన కూరగాయలు అయిపోతవి ఇవన్నీ నక్లీవికావు అచ్చముగ అప్పుడే మసాలాలతోవండిన కూరగాయలుగా ఏర్పడును గట్టి కోడిగుడ్లవలె వెన్నదొరుకును దానిని జోబిలోచెడకుండా పెట్టుకోనిపోవచ్చును యీవిధముగా యుద్ధానంతరము చాలాచాలా చిత్రాలు సంభవింపనున్నవి ఇవన్నీ యుద్ధంముగి సిన ఒకసంవత్సరము లోపలనే మన దేశములో విరివిగా దొరకగలవు ఇంతవరకున్న బిస్కట్లు, పిప్పర్మెంట్లు, డబ్బాపాలు, జున్ను, జాం, జెల్లి, నానామాంసాలు డబ్బాలలో వచ్చుచున్నవి ఇకముందు సర్వ భోజనపదార్థాలు రానున్నవి మన సనాతనానికి ఏమి గ్రహచారమురానున్నదో యేమో?

—

అరెస్టులు విడుదలలు

కలకత్తా, డిసంబరు ౪— కలకత్తా హైకోర్టు బారిస్టరుమనగు డి. సి. సేథియాగారును, కలకత్తా లోని ఒకవర్తకుడును, హెచ్.దత్తాఅండుసన్సుకు జెందిన ధీరేంద్రనాథదత్తాగారును భారతదేశరక్షణ నియమాలలో ౧౨౯వ నియమము ననుసరించి అరెస్టు చేయబడిరి

క్రొత్తఢిల్లీ డిసంబరు౩,
నిన్న సాయంకాలము చాందినీచౌకులో కాంగ్రెసు పతాకధారియైన ఒకడు అరెస్టుజేయ బడెను ఊరేగింపుజేయుటకు ఒక ప్రయత్నము జేయబడెను కాని పోలీసులువచ్చి ఆ పతాక ధారిని అరెస్టుజేసిరి అక్కడ చేరినవారలు వెళ్ళ గొట్టబడిరి

బెంగళూరు, డిసంబరు౪
మైసూరు ప్రభుత్వమువారు సెంటల్ జెయి లులో న్యాయస్థానపు విచారణలేకుండ ఉంచబడి యున్న మైసూరు స్టేట్ కాంగ్రెసు సభ్యులగు కె. చెంగల్రాయరెడ్డి, యస్, నిజలింగప్పగారలు అనారోగ్యములో నుండుటవల్ల విడిచిపెట్టబడి నారు, వీరు గడచిన ఆగస్టునెల నుండి బంధ ములో నున్నారు

బొంబాయి, డిసంబరు ౪
భారతదేశరక్షణ నియమాలలో ౨౬వ నియ మమునుసరించి ఇండూరులో రాజకీయ సేవకుడగు నారాయణప్రసాదు అగర్వాల్ గారిని ఆ సంస్థా నములోనుండి వెళ్లిపొమ్మని ఆజ్ఞ నొసగినారు యీఆజ్ఞను ఆయనకు ఒకపోలీసుఠానాలో అంద జేసి పూర్తిగాని అతని వ్యవహారములను పూర్తి జేసుకొనుటకుగాని అతనితల్లినుండి సెలవు గైకొను టకుగానికూడ అవకాశము నీయలేదు అతనిని వెంటనే రైలుస్టేషనుకు తీసికొనిపోయి రట్లాంకు టిక్కెట్టు కొని బండిలో ఎక్కించి పంపివేసి నారు (ఫ్రీప్రెస్‌జర్నల్)

—

కార్మిక మహాసభలో అల్లరి

నవంబరు ౨౮ తేది సాయంకాలము క్రొత్త ఢిల్లీలో అఖిల భారతీయ ప్రజాస్వామిక సిద్ధాంత పక్షమువా రేర్పాటుచేసిన కార్మిక మహాసభలో కమ్యూనిస్టుల ప్రతినిధులును, కార్మికుల ప్రతినిధు లును దేశరక్షణకొరకున్ను, జాతీయ ప్రభుత్వము ఏర్పడుటకును, బెంగాలుకు మంచి సాహాయ్యము చేయుటకొరకును- కాంగ్రెసు, ముస్లింలీగుల ఐక మత్యము అవసరము. కావున దానిని సాధించు టకై కాంగ్రెసు నాయకులకును జెయిళ్ళనుండి విడువవలెనని కోరెడి సూచనను తీర్మానము చేయుటకై ప్రతిపాదించ గోరిరి కాని సభ ఏర్పాటుచేసినవారలు అందుకు సమ్మతించరైరి ఈ విషయమై వివాదమువల్ల కలహముజరిగి కొంద రికి గాయములైనవి. అంతటితో సభ రద్దుచేయబడి నది. పోలీసులువచ్చి అర్గురు కమ్యూనిస్టులను అల్లరిచేసిరను నెపమున అరెస్టుచేసిరి. ఈసంగతి తెలిసి పోలీసుస్టేషనులో అడిగి తెలిసికొనుటకై పోయిన ఢిల్లీకమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి యగు వై.డి శర్మగారును, ఢిల్లీ రాష్ట్ర విద్యార్థుల ఫెడరేషనుయొక్క అధ్యక్షుడగు శకీల్ గారును కూడ అరెస్టుచేయబడిరి

—

పార్లమెంటులో ఇండియా ముచ్చటలేదు

పార్లమెంటు సభ్యుని ఆక్షేపణ

లండన్, డిసంబరు 3
పార్లమెంటుసభను సమాప్తముచేయు సందర్భ మున ఇచ్చిన ఉపన్యాసము నందు ఇండియా మాట గాని, ఇండియాని ఘోరములైన సాంఘిక పరిస్థి తులమాట గాని ఎవరి విచారము తెలుపు నవరమే నొకదానిని గాబోవు సంవత్సరములోగా పార్ల మెంటుసభలో జరుగబోవు చర్చకై సోషలిస్టు పార్టీకిచెందిన సభ్యుడగు అలెగ్జాండరు స్లోవన్ గారు ప్రతిపాదించబడినారు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S Prathap Reddy, B A., B L.